


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
ఏప్రిల్ 30, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

# సైన్యానికి పూర్తి స్వేచ్ఛ

## ప్రధాని నరేంద్ర మోదీ సంచలన నిర్ణయం

## 'పహల్గాం'కు త్వరలో దీటైన జవాబు

## ఎప్పుడు, ఎలాగన్నది వారిష్టమని స్పష్టి కరణ

'పహల్గాం'కు త్వరలో దీటైన జవాబు... ఎప్పుడు, ఎక్కడ, ఎలాగన్నది వారిష్టం బలగాల సామర్థ్యంపై పూర్తి విశ్వాసం ఉగ్రవాదాన్ని అంతం చేసి తీరాల్సిందే దేశమంతా అదే కోరుతోందన్న ప్రధాని సీడీఎస్, త్రివిధ దళాధిపతులతో భేటీ పాల్గొన్న రాజ్‌నాథ్, ఎన్ఎస్ఏ దోవల్ ఎన్ఎస్‌జీ చీఫ్‌తో హెూం కార్యదర్శి భేటీ పాల్గొన్న బీఎస్ఎఫ్, ఎస్ఎస్‌బీ చీఫ్‌లు సరిహద్దుల్లో కొనసాగిన పాక్ కాల్పులు

**ఉగ్రవాదంపై పోరాటంలో జవాన్లు పూర్తి స్వేచ్ఛగా వ్యవహరించవచ్చు. సొంతంగా నిర్ణయాలు తీసుకోవచ్చు. ఉగ్ర ముష్కరులకు, వారి సూత్రధారులకు చెప్పబోయే గుణపాఠం దాయాది జన్మలో మర్చిపోలేని రీతిలో ఉండాలి.**

**ప్రతీకారానికి వేళైంది. ఉగ్ర వేటకు రంగం సిద్ధమైంది. ఈ దిశగా మంగళవారం రోజంతా కీల క పరిణామాలు చోటుచేసుకున్నాయి. 'పహల్గాం' కు దీటుగా బదులిచ్చేందుకు సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తూ ప్రధాని మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, జాతీయ భద్రతా సలహాదారు, రక్షణ మంత్రి సమక్షంలో త్రివిధ దళాధిపతులతో ఆయన సమావేశమయ్యారు. "మీ సామర్థ్యంపై పూర్తి విశ్వాసముంది. 'పహల్గాం' ముష్కరులకు, వారి సూత్రధారుల కు ఎప్పుడు, ఎక్కడ, ఎలా బదులిస్తారో మీ ఇష్టం" అంటూ ఫుల్ పవర్స్ ఇచ్చేశారు. మరోవైపు ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ కూడా మోదీతో సమావేశమయ్యారు.**

న్యూఢిల్లీ: 'పహల్గాం' ముష్కరులకు, వెనకుండి వారిని నడిపిస్తున్న దాయాది దేశానికి మర్చిపోలేని గుణపాఠం చెప్పేందుకు పూర్తిస్థాయిలో రంగం సిద్ధమవుతోంది. ఆ పాశవిక ఉగ్ర దాడికి పాల్పడ్డ, ప్రేరేపించిన వారు కలలో కూడా ఊహించని రీతిలో శిక్షించి తీరతామని ప్రతిజ్ఞ చేసిన ప్రధాని మోదీ ఆ దిశగా కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయమై సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నట్టు స్పష్టం చేశారు. "దేశ భద్రతకు ముప్పుగా మారిన ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో అంతం చేసి తీరాల్సిందే. ప్రజలంతా అదే (మిగతా 2వ పేజీలో)





# ప్రతిష్టాత్మకంగా మిస్‌వరల్డ్

ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

నిర్వహణలో లోటుపాట్లు ఉండొద్దని స్పష్టీకరణ

అదనపు డీజీ ర్యాంకు అధికారి ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లు

పహల్గాం ఉగ్ర దాడి నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తం

2017లో ఇవాంకా ట్రంప్ హైదరాబాద్ పర్యటనలో


విధులు చేపట్టిన వారి సేవలూ వినియోగం

హైదరాబాద్: తెలంగాణ వేదికగా మే 10 నుంచి జరగనున్న ప్రపంచ సుందరి (మిస్ వరల్డ్%-%2025) అందాల పోటీలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని.. లోటుపాట్లులేకుండా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆయన ప్రపంచ సుందరి పోటీలపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. పోటీల్లో పాల్గొనేందుకు విదేశాల నుంచి వచ్చే సుందరీమణులు, అంతర్జాతీయ మీడియా ప్రతినిధులకు ఇబ్బందిలేని రీతిలో ఏర్పాట్లు ఉండాలని సీఎం ఆదేశించారు. విమానాశ్రయం, పోటీలు జరిగే వేదికలు, ప్రతినిధులు బస చేసే హెూటళ్ల వద్ద కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలు, చారిత్రక కట్టడాలను వారు సందర్శించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమాల పర్యవేక్షణకు విభాగాలవారీగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. వచ్చే నెల 4న మరోసారి సమీక్షిస్తానని.. ఆలోగా పనులన్నీ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్, డీజీపీ జితేందర్‌తోపాటు

(మిగతా 2వ పేజీలో)



## స్మితా సబర్వాల్ సంచలన ట్వీట్




## భూదాన్ ల్యాండ్ ఇష్యూ..

::: సోదాలపై ఈడీ కీలక ప్రకటన

## పార్లమెంట్‌ను సమావేశపర్చండి

::: మోదీకి ఖర్గే, రాహుల్ లేఖ



# కాళేశ్వరమే డిజాస్టర్

కమీషన్ల కోసమే స్థలం మార్పు.. డిపిఆర్ ఇవ్వకుండానే నిర్మాణాలు

అన్నారం, సుందిళ్లలోనూ లోపాలు ..

ఇంజనీర్లు చెప్పినా ఆనాటి ప్రభుత్వ పెద్దలు వినలేదు

కెసిఆర్ సహా అందరి పాత్రపై చర్చించి చర్యలు

మంత్రి ఉత్తమ్ పవర్‌పాయింట్ ప్రజంటేషన్



హైదరాబాద్: దేశ చరిత్రలోనే మానవ ని ర్మిత ప్రాజెక్టుల్లో ఎన్నడూ లేనంత ఘోరమైన మానవ ని ర్మిత వి పత్తును కాళేశ్వరం ప్రాజెక్టులో చూశామని నేషనల్ డ్యామ్ సే ఫ్టీ అథారిటీ (ఎన్‌డిఎస్ఏ) తన నివేదికలో పే ర్కొందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అడుగడుగునా ఘోర వైఫల్యాన్ని ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం మూటగట్టుకుందని వ్యా ఖ్యానించారు. అప్పటి బీఆర్ఎస్ సర్కార్ కమీషన్‌లకు కక్కుర్తిపడి కాళేశ్వరం ప్రాజెక్టును లో పాలమయంగా చేపట్టి రాష్ట్ర ఆ ర్థిక వ్యవస్థను ఘోరంగా దెబ్బతీసిందని, రైతులను దగా చేసిందని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్‌డిఎస్ఏ ఇ చ్చిన తుది నివేదికపై మంగళవారం మంత్రి ఉత్తమ్ రాష్ట్ర సచివాలయంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తుది నివేదికలోని అన్ని అంశాలను ఆయన ఈ సందర్భంగా మీడియాకు వివరించారు. గత ప్రభుత్వ హయాంలోనే జరిగిన ప్రా జెక్టు డిజైన్, నిర్మాణంలో లెక్కలేనన్ని లోపాలు ఉన్నాయని, అందువల్లే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని నివేదిక స్పష్టం చేసిందని

(మిగతా 2వ పేజీలో)




# ఎస్ఎల్‌బిసి కన్నా డిజాస్టరా?

పాత చింతకాయ పచ్చడిలా ఉత్తమ్ ప్రసంగం..

సరిగ్గా ప్రిపేర్ అయి రాలేదేమో ఎన్‌డిఎకు జేబు సంస్థగా

ఎన్‌డిఎస్ఎ పోలవరం కొట్టుకుపోయినా..ఇప్పటికీ

రిపోర్టు ఎందుకివ్వలేదు ఎన్నికలు వచ్చినప్పుడల్లా

కాళేశ్వరంపై నివేదికలు రాజకీయాల పేరిట రైతుల

గొంతు కోయెుద్దు : బిఆర్ఎస్ నేత హరీశ్‌రావు

హైదరాబాద్: కాళేశ్వరంపై ఎన్‌డిఎస్ఎ ఇచ్చిన నివేదిక మీద నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మా ట్లాడినవన్నీ అబద్ధాలే అని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు ఆరోపించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎన్‌డిఎస్ఎ రిపోర్టును అడ్డం పెట్టుకుని పాత చింతకాయ పచ్చడిలా రా జకీయ ప్రసంగాన్నే కొనసాగించారని విమర్శించారు. ఉత్తమ్ మాటల్లో కొత్త సంగతి లేదని అన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌సరిగ్గా ప్రిపేర్ అవ్వలేదేమో అంటూ ఎద్దేవా చేశారు. ఆయన ప్రె స్ మీట్ జర్నలిస్టులకు కూడా పరీక్ష పెట్టినట్టు ఉందని పేర్కొన్నా రు. డ్యామ్ సేఫ్టీ బిల్లు వచ్చినప్పుడు బిఆర్ఎస్ కూడా పార్లమెంట్‌లో మద్దతు ఇచ్చిందని ఆయన చెప్పారని,

(మిగతా 2వ పేజీలో)

# భూభారతిలో తప్పు చేస్తే కఠిన చర్యలు

అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

మే 5 నుంచి ప్రతి జిల్లాలో ఒక పైలట్ మండలం

జూన్ 2 నుంచి ఆగస్టు 15 వరకు ప్రతిగ్రామంలో సదస్సులు

భూభారతి అవగాహన సదస్సుల్లో మంత్రి పొంగులేటి



# సైన్యానికి పూర్తి స్వేచ్ఛ

కోరుకుంటున్నారు. ఉగ్రవాదాన్ని ఖతం చేయాలన్నది దేశ సమష్టి సంకల్పం. పహల్గాం ఉగ్రదాడికి దీటైన జవాబు ఇవ్వక తప్పదు. ఉగ్ర ముష్కరులపై మన ప్రతిస్పందన ఎలా ఉండాలో నిర్ణయించే స్వేచ్ఛను సైన్యానికే ఇస్తున్నాం. శత్రువుపై ఎప్పుడు, ఎక్కడ, ఎలా దాడి చేయాలన్న దానిపై ఎలాంటి నిర్ణయమైనా సైన్యం తనంత తానుగా తీసుకోవచ్చు" అని పేర్కొన్నారు. ప్రధాని మంగళవారం ఢిల్లీలోని తన నివాసంలో త్రివిధ దళాల అధిపతులు జనరల్ ఉపేంద్ర ద్వివేది, అడ్మిరల్ దినేశ్ కె.త్రిపాఠి, ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్‌తో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. గంటన్నరపాటు జరిగిన ఈ కీలక భేటీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో పాటు చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ కూడా పాల్గొన్నారు. పహల్గాం దాడి, తదనంతర పరిణామాలపై లోతుగా చర్చించారు. తగిన ప్రతీకారం తీర్చుకుని తీరాల్సిందేనని ప్రధాని పునరుద్ఘాటించారు. సైనిక దళాల శక్తి సామర్థ్యాలపై తనకు పూర్తి విశ్వాసముందన్నారు. "ఉగ్రవాదంపై పోరాటంలో జవాన్లు పూర్తిస్థాయిలో స్వేచ్ఛగా వ్యవహరించవచ్చు. సొంతంగా నిర్ణయాలు తీసుకోవచ్చు" అని స్పష్టం చేశారు. సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాక్ తీరుపై ప్రధాని ఈ సందర్భంగా తీవ్రంగా మండిపడ్డట్లు సమాచారం. ఉగ్ర ముష్కరులకు, వారి సూత్రధారులకు చెప్పలేపోయే గుణపాఠం దాయాది జన్మలో మర్చిపోలేని రీతిలో ఉండాలని ఆయన నిర్దేశించారు. ఏప్రిల్ 22న జమ్మూ కశ్మీర్‌లో పహల్గాం సమీపంలోని బైసరన్ లోయలో అమాయక పర్యాటకులపై పాక్ ప్రేరేపిత లష్కరే తొయిబా ముసుగు సంస్థకు చెందిన ముష్కరులు కాల్పులకు తెగబడి 26 మందిని పొట్టన పెట్టుకోవడం తెలిసిందే. దీనిపై 140 కోట్ల పై చిలుకు భారతీయుల రక్తం మరిగిపోతోందని, ముష్కరులతో పాటు వారిని ప్రేరేపించిన వారిని కూడా కఠినాతి కఠినంగా శిక్షించి తీరతామని ఆదివారం మన్ కీ బాత్‌లో కూడా మోదీ పునరుద్ఘాటించారు.

**హోం శాఖ ఉన్నత స్థాయి భేటీ**

త్రివిధ దళాధిపతులతో మోదీ సమావేశానికి ముందే మంగళవారం కేంద్ర హోం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సారథ్యంలో మరో ఉన్నతస్థాయి భేటీ జరిగింది. బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ దల్జీత్ సింగ్ చౌదరి, నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ఎస్‌జీ) డీజీ బ్రిఘు శ్రీనివాసన్, అస్సాం రైఫిల్స్ డీజీ లెఫ్టినెంట్ జనరల్ వికాస్ లఖేరా, సశస్త్ర సీమాబల్ అదనపు డీజీ అనుపమ నీలేకర్ చంద్రతో పాటు పలువురు సీనియర్ సైనికాధికారులు ఈ కీలక భేటీలో పాల్గొన్నారు. పహల్గాం దాడి నేపథ్యంలో ఉగ్రవాదుల ఆటకట్టించేపాటు దేశ సరిహద్దుల్లో భద్రతను మరింత పటిష్టం చేయాలని నిర్ణయించినట్టు చెబుతున్నా అసలు అజెండా వేరేనంటున్నారు. భేటీలో చర్చించిన అంశాలను అత్యంత రహస్యంగా ఉంచారు. పాక్, బంగ్లాదేశ్ సరిహద్దుల రక్షణ బీఎస్ఎఫ్ బాధ్యత. మయన్మార్ సరిహద్దులను అస్సాం రైఫిల్స్ గస్తీ కాస్తుంది. ఇక ఎన్ఎస్‌జీ ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు



చేసిన స్పెషలైజ్డ్ కమెండో విభాగం.

**2016లో సర్జికల్ స్ట్రైక్స్, 2019లో 'బాలాకోట్' ఇప్పుడెలా ఉంటుందో!**

సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తూ ప్రధాని తీసుకున్న నిర్ణయంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ముష్కర మూకపై, వారికి అన్నివిధాలా వెన్నుదన్నుగా నిలుస్తున్న దాయాదిపై ప్రతీకార చర్యలు ఎలా ఉంటాయన్నది ఆసక్తికరంగా మారింది. ఉగ్ర దాడులకు ప్రతిస్పందనగా మోదీ సర్కారు పాక్ భూభాగంపై 2016లో చేపట్టిన సర్జికల్ స్ట్రైక్స్, 2019లో చేసిన బాలాకోట్ వైమానిక దాడులు ప్రపంచవ్యాప్తంగా సృష్టించిన సంచలనం అంతా ఇంతా కాదు. భారత్ నుంచి ఈ స్థాయి దాడులను ఊహించని పాక్ ఒక్కసారిగా బిత్తరపోయింది. 2016లో జమ్మూ కశ్మీర్‌లోని ఉరీ సెక్టర్‌లో సైనిక క్యాంప్‌పై జైషే మహ్మద్‌కు చెందిన నలుగురు ఉగ్రవాదులు పాశవిక దాడికి తెగబడ్డారు. 18 మంది సైనికులను పొట్టన పెట్టుకున్నారు. దానికి ప్రతీకారంగా సైన్యానికి చెందిన స్పెషల్ ఫోర్సెస్ కమెండోలు పాక్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి సర్జికల్ స్ట్రైక్స్ చేశారు. కనీసం 200 మందికి పైగా ఉగ్రవాదులను అంతం చేశారు. 2019లో జమ్మూలోని పుల్వామాలో సీఆర్పీఎఫ్ కాన్వాయ్‌పై ఉగ్రవాదులు జరిపిన ఆత్మాహుతి దాడిలో 40 మంది అమరులయ్యారు. ఇందుకు ప్రతీకారంగా పాక్‌లోని బాలాకోట్‌లో ఉగ్రవాదుల స్థావరాలపై అత్యంత కచ్చితత్వంతో వైమానిక దాడులు జరిపి వందలాది మంది ముష్కరులను మట్టుబెట్టింది. 12 మిరాజ్ ఫైటర్ జెట్లు పాక్ కన్నుగప్పి, వారి రాడార్ వ్యవస్థలను ఏమార్చి లక్ష్యాలపై నిప్పుల వర్షం కురిపించాయి. బాలాకోట్‌లోని జైషే మహ్మద్ శిక్షణ స్థావరాలను నామరూపాల్లేకుండా చేసింది. గత అనుభవాల నేపథ్యంలో సర్జికల్ స్ట్రైక్స్, వైమానిక దాడులను ఎదుర్కొనేందుకు పాక్ సైన్యం పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతున్నట్టు వార్తలొస్తున్నాయి. కనుక ఈసారి కూడా భారత ప్రతి చర్య దాయాది ఊహించని విధంగా ఉంటుందని రక్షణ నిపుణులు అంటున్నారు. "పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో క్షిపణి దాడుల వంటివి ఒక ఆప్షన్. కానీ ఆ క్రమంలో పాక్ ఆర్మీ యూనిట్లకు నష్టం వాటిల్లితే పరిస్థితి అదుపు తప్పి పూర్తిస్థాయి యుద్ధానికి దారితీసే ప్రమాదం లేకపోలేదు. కనుక ఏం జరుగుతుందన్నది వేచి చూడాల్సిందే" అని చెబుతున్నారు.

# కాళేశ్వరమే డిజాస్టర్

తెలిపారు. ఈ నివేదిక పేర్కొన్న అంశాలతో సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి ఎన్‌డిఎస్ఏ రిపోర్టునే కించపరుస్తారా? అంటూ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది బిఆర్ఎస్ నేతల మూర?త్వంగా ఆయన పేర్కొన్నారు. నివేదికలో పేర్కొన్న మేరకు ప్రాజెక్టు డిజైన్, నిర్మాణం లోపం, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ లోపాలతో మేడిగడ్డ బ్యారేజ్ కూలిపోయిందని ఎన్‌డిఎస్ఏ స్పష్టం చేసిందని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రాజెక్టు చేపట్టడం, వారి హయాంలోనే కూలిపోవడం, అనంతరం ఎన్‌డిఎస్ఏ తొలి సందర్శన చేయడం, ఆ తర్వాత నివేదిక ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇలా గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాన్ని ఒప్పుకోకుండా తమ ప్రభుత్వంపై నిందలు మోపతున్నారని ధ్వజమెత్తారు.

**ఆనాటి ప్రభుత్వంలోని బాధ్యులందరిపైనా చర్యలు తప్పవు**

ఎన్‌డిఎస్ఏ తుది నివేదిక రెండు రోజుల కిందటే తమకు అందిందని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు యావత్తు అన్ని దశల్లో ఘోర తప్పిదాలు జరిగినట్లు నివేదిక తేల్చిందని అన్నారు. ఈ నివేదికను త్వరలో జరిగే మంత్రి వర్గ సమావేశంలో చర్చించి ఎటువంటి చర్యలు తీసుకోవాలనేది నిర్ణయిస్తామని తెలిపారు. ప్రాజెక్టులో జరిగిన అవినీతి, సాంకేతిక తప్పిదాలు, నిర్మాణ వైఫల్యాలు తదితర అంశాలకు ఎవరెవరు బాధ్యులు, ఆనాడు పనులు చేపట్టాలని ప్రభుత్వంలోని పెద్దలు గానీ, మంత్రులు గానీ ఎవరు ఆదేశించారనే వివరాలు తెలుసుకుని వారందరిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ ప్రాజెక్టు చేపట్టిన సమయంలో ముఖ్యమంత్రిగా, నీటిపారుదల శాఖ మంత్రిగా కెసిఆర్ ఉన్నారని ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ ఈ మొత్తం వ్యవహారంలో ఎవరెవరి పాత్ర ఉందనేది చర్చించిన తర్వాత చర్యలపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. కాగా మేడిగడ్డ ప్రాజెక్టును కొనసాగించాలా, లేక ప్రత్యామ్నాయం చూడాలా అనేది కూడా త్వరలో వెల్లడిస్తామని తెలిపారు.

**మేడిగడ్డే కాకుండా అన్నారం, సుందిళ్ల పరిస్థితీ ఇంతే**

మేడిగడ్డతోపాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలోనూ ఇదే తరహా లోపాలు ఉన్నాయని ఈ నివేదిక స్పష్టం చేసిందని మంత్రి తెలిపారు. డీపీఆర్ తయారీకి తగిన సమయం ఇవ్వకుండా హడావుడి చేశారని, నాణ్యమైన, పటిష్టమైన డిపిఆర్ లేకుండా గత ప్రభుత్వం రాజీపడిందని నివేదిక స్పష్టం చేసిందన్నారు. ముందు నిర్మాణాన్ని ప్రారంభించి ఆ తర్వాత డిపిఆర్‌ను సిడబ్లుసికి సమర్పించినట్లు నివేదిక పేర్కొందని తెలిపారు. ఇది పూర్తిగా ప్రాజెక్టు నిర్మాణ లోపాన్ని ఎత్తి చూపుతోందని అన్నారు. డిపిఆర్‌లో అనుకున్న దానికి భిన్నంగా బ్యారేజీల నిర్మాణ సమయంలో అసాధారణమైన, గణనీయమైన మార్పులు జరిగాయని, నిర్మాణ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత అన్నారం, సుందిళ్ల బ్యారేజీల స్థలాన్ని వరుసగా 2.2 కి.మీ., 5.4 కిలోమీటర్లు దిగువకు మార్చారని తెలిపారు. ఈ రెండు బ్యారేజీల కొత్త ప్రదేశాలు నది పరీవాహక మట్టానికి దిగువన ఉండటం చాలా అసాధారణమని, దీంతో అన్నారం బ్యారేజీకి ఎగువన భారీగా ఇసుక మేటలు వేశాయని నివేదికలో ఎన్ఎస్‌డిఏ



పేర్కొన్నదని చెప్పారు. మూడు బ్యారేజీలలో షీట్ పైల్స్ స్థానంలో సీకెంట్ పైల్స్ వచ్చాయని సీబీఐపీ మార్గదర్శకాల ప్రకారం జియోటెక్నికల్ పరిశోధనల కోసం 85 బోర్ హోల్స్ అవసరం కాగా కేవలం 6 బోర్ హోల్స్ మాత్రమే తవ్వినట్లు ఎన్ఎస్‌డిఏ గుర్తించిందని వివరించారు. సిడిఓ పనిని చేయనివ్వకుండా అధికారంలో ఉన్నవాళ్లు నిరంతర జోక్యం చేసుకున్నట్లు నివేదిక వెల్లడించిందని మంత్రి పేర్కొన్నారు.

**తమ్మిడిహెట్టిని కాదని మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మాణమే పెద్ద తప్పు**

కమీషన్లకు కక్కుర్తిపడే గత ప్రభుత్వ పెద్దలు కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని మంత్రి ఆరోపించారు. అందుకే అంచనాలు భారీగా పెంచారని ఎన్‌డిఎస్ఏ నివేదికలో పేర్కొందని తెలిపారు. తుమ్మడిహట్టి వద్ద చేపట్టాల్సిన ప్రాజెక్టును కాదని మేడిగడ్డ వద్దకు మార్చి గత వైఎస్ఆర్ ప్రభుత్వ హయాంలో రూ.34 వేల కోట్లకు చేపట్టాల్సిన ప్రాజెక్టును 80 వేల కోట్లకు పెంచారని మంత్రి ఆరోపించారు. అంతేకాకుండా రూ.80 వేల కోట్ల అనుమతులు తీసుకుని లక్ష కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. మేడిగడ్డ ప్రారంభానికి ముందే ప్రాజెక్టులో లోపాలు బయట పడ్డాయని అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం వాటిని ఒప్పుకోకపోవడం వల్లే తీవ్ర నష్టం జరిగిందన్నారు. తమ్మిడిహెట్టిని కాదని మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మించడమే ప్రధాన లోపం అని ఎన్‌డిఎస్ఏ చాలా స్పష్టంగా నివేదికలో పేర్కొందని తెలిపారు. మేడిగడ్డ ప్రతిపాదనను సీడబ్ల్యూసీ ప్రారంభంలోనే తోసిపుచ్చిందని ఉత్తమ్ తెలిపారు. బ్యారేజీ నిర్మాణానికి మట్టి పరీక్షలు, నాణ్యత పరీక్షలు వంటివి ఏమీ చేయలేదన్నారు. లోపాలు ఉన్నాయని ఇంజినీర్లు చెప్పినా పట్టించుకోలేదన్నారు. తమ్మిడిహట్టి మార్పు వల్లే ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు తీవ్ర నష్టం జరిగిందని ఉత్తమ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణహిత- చేవెళ్ల డిజైన్ మార్చేసి రూ.80 వేల కోట్లతో ప్రాజెక్టు నిర్మిస్తామని చెప్పి లక్ష కోట్లు అప్పు చేశారని ఆయన విమర్శించారు. రక రకాల కార్పొరేషన్ల పేరుతో అప్పులు చేశారని, ఇది చాలదన్నట్టు ఎక్కువ వడ్డీకి షార్ట్ టర్మ్ రుణాలు కూడా తీసుకున్నారని అన్నారు. ఇందుకు నీటిపారుదల శాఖ ఏటా రూ.16 వేల కోట్ల వడ్డీలు చెల్లిస్తోందని అన్నారు. ఎన్‌డిఎస్ఏ అధికారులు సూచించిన నిబంధనలను ఎక్కడా ఫాలో కాలేదని తెలిపారు. సుందిళ్ల, అన్నారం బ్యారేజీలను కట్టాల్సిన చోట నిర్మించలేదని చెప్పారు. డీపీఆర్ అంతా హడావుడిగా చేశారని, ఒక్కో బ్యారేజీ ఒక్కో రకంగా నిర్మించారని ఎన్‌డిఎస్ఏ నివేదికలో స్పష్టం చేసిందని వివరించారు. తుమ్మిడి హెట్టి దగ్గర కూడా ప్రాజెక్టు కడ్తామని చెప్పిన పదేండ్లలో తట్టెడు మట్టి కూడా ఎత్తిపోయలేదని మంత్రి పేర్కొన్నారు.

# ఎస్ఎల్‌బిసి కన్నా డిజాస్టరా?

కానీ అప్పుడు ఆ బిల్లును కాంగ్రెస్ వ్యతిరేకించిందని చెప్పారు. ఆనాడు వ్యతిరేకించిన కాంగ్రెస్ నేతలు, ఇప్పుడు ఆ బిల్లును బైబిల్, ఖురాన్, భగవత్ గీత అని ప్రవచనాలు ఇస్తున్నారని విమర్శించారు. ఆనాడు రాంగ్ అయిన బిల్లు ఇప్పుడు కరెక్ట్ ఎలా అయ్యిందో ఉత్తమ్ చెప్పాలని అన్నారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం బిఆర్ఎస్ నేతలతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ, కాళేశ్వరంపై ఎన్‌డిఎస్ఎ నివేదికపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన పవర్‌పాయింట్ ప్రజంటేషన్‌పై స్పందించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎన్‌డిఎస్ఎ రిపోర్టులో అవినీతి జరిగినట్టు భ్రమ కల్పించే ప్రయత్నం చేశారన్నారు. కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేక ఎల్లెంకల పడ్డారని ఎద్దేవా చేశారు. ఎన్‌డిఎస్ఎ కాళేశ్వరంపై ఒక్కో ఎన్నిక వచ్చినప్పుడు ఒక్కో రిపో ర్టు ఇస్తుందని హరీష్‌రావు మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రాథమిక నివేదిక, పార్లమెంట్ ఎన్నికలకు ముందు మధ్యంతర నివేదిక,ఇప్పుడు బిఆర్ఎస్ రజతోత్సవ సభకు ముం దు తుది నివేదిక ఇచ్చిందని ఆరోపించారు. ఇది ఎన్‌డిఎస్ఎ నివేదిక కాదు కాంగ్రెస్, బిజెపి పార్టీల రాజకీయ ప్రేరేపిత నివేదిక అని విమర్శించారు. ఎన్‌డిఎ ప్రభుత్వానికి ఎన్‌డిఎస్ఎ జేబు సంస్థగా మారిందని ఆరోపించారు. మేడిగడ్డలో అవినీతి జరిగిందని ఎన్‌డిఎస్ఎ ఎక్కడా చెప్పలేదన్నారు. రాష్ట్రమంతటా బిఆర్ఎస్ రజతోత్సవ, కెసిఆర్ ప్రసంగంపై చర్చ జరుగుతోందనే అక్కసుతో ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ఎన్ని అడ్డంకులు కలిగించినా బిఆర్ఎస్ సభ సక్సెస్ అయిందని చెప్పారు. సభకు జనాలు రాకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారని విమర్శించారు. ఊరు వాడా తేడా లేకుండా, పల్లె పట్టణం తేడా లేకుండా అంతా కెసిఆర్ ప్రసంగంపైనే ఇంకా చర్చ కొనసాగుతోందని అన్నారు. బిఆర్ఎస్ రజతోత్సవ సభను డైవర్ట్ చేసేందుకు భారత్ సమ్మిట్‌తో రైతు మహోత్సవాలు చేసినా ఫలితం లేకపోయిందని విమర్శించారు. కెసిఆర్ గర్జనకు కాంగ్రెస్ కకావికలం అయ్యిందని పేర్కొన్నారు. కాళేశ్వరం, మేడిగడ్డ ఘటనలు జరిగిన రోజు తెలంగాణలో ఎన్నికల కోడ్ అమలులో ఉందన్నారు. కానీ ఎన్నికల్లో బిజెపికి లబ్ధి చేకూరేలా మేడిగడ్డ ఘటన జరిగిన వారం రోజుల్లోనే ఎన్‌డిఎస్ఎ రిపోర్టు ఇచ్చిందని ఆరోపించారు. పోలవరంలో డయాఫ్రాములు కొట్టుకుపోయాయని, కానీ నాలుగైదు సంవత్సరాలు అయినా ఎందుకు రిపోర్టు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఎన్‌డిఎ హయాంలో కట్టిన పోలవరం కుప్పకూలినా ఎందుకు అక్కడకు వెళ్లలేదని అడిగారు. అన్ని ప్రాజెక్టులకు రూల్ ఒకే విధంగా ఉండాలని అన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎన్‌డిఎస్ఎ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సంస్థగా చెబుతున్నారని, కానీ ఎన్‌డిఎస్ఎను కూడా ఎన్‌డిఎ ప్రభుత్వం ఇడి, సిబిఐ లాగా వాడుతున్నారని ఆరోపించారు. ఇది కాంగ్రెస్, బిజెపి పార్టీలు కుమ్మక్కై చేస్తున్న పని అని పేర్కొన్నారు. కాళేశ్వరం డిజాస్టర్ అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అంటున్నారని, కానీ ఎస్ఎల్‌బిసి కంటే పెద్ద డిజాస్టర్ ఏముంటుందని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సుంకిశాలతో పాటూ చాలా ప్రాజెక్టులు కొట్టుకుపోయాయని విమర్శించారు. తమ్మిడిహెట్టికి ఎందుకు అనుమతులు తేలేదని ప్రశ్నించారు. మహారాష్ట్ర, ఎపి, ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండి కూడా తమ్మిడిహెట్టికి ఎందుకు అంతర్ రాష్ట్ర ఒప్పందం చేయలేదని అడిగారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కాదా..? అని ప్రశ్నించారు. కమిషన్ల కోసం, పర్సంటేజీల కోసం టెండర్లు పిలిచి, ఎక్కడో చేవెళ్ల కాడ తవ్వారని ఆరోపించారు. చేసిన తప్పును కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఆ తప్పును సరిచేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం అని, మళ్లీ సిగ్గులేకుండా ఉత్తమ్ మాట్లాడుతున్నారంటూ ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ పార్టీ అన్యాయంగా తమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు మార్చారు అన్నారని, 8 ఏళ్లలో ఎందుకు పర్మిషన్ తేలేదని అడిగారు. ఆనాడు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవిస్‌తో చర్చలు జరిపి కెసిఆర్ మాట్లాడారని, తాను వెళ్లి ముషారఫ్ అనే ఇరిగేషన్ మంత్రితో చర్చలు జరిపినట్లు పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి మహారాష్ట్రతో చర్చలు జరుపుతూనే ఉన్నామని తెలిపారు. తాము ప్రయత్నాలు చేసినా, కేంద్ర ప్రభుత్వం నీళ్లు లేవు అనడంతో తుమ్మడి హెట్టి నుంచి వేరే చోటుకు తప్పని పరిస్థితిలో మార్చామని వివరించారు. నీళ్లు ఉన్న చోట్ల మేడిగడ్డ వద్దకు మార్చామని చెప్పారు. ప్రత్యామ్నాయం కూడా తాము చేయలేదు అని, కేంద్ర ప్రభుత్వ సంస్థ వ్యాప్కోస్ మేడిగడ్డ వద్ద కట్టాలని చెబితే కట్టామని అన్నారు. 220 టీఎంసీల నీళ్లు తీసుకునే అనుమతి సిడబ్లుసి నుంచి సాధిం,ఆమని, ప్రాజెక్టు కాస్ట్ పెరిగింది అంటున్నారని, కానీ 16 నుంచి 141 టిఎంసీలకు సామర్థ్యం పెంచిందని, ఆయకట్టు రెండింతలైందని వివరించారు. నీళ్లు తెచ్చే సామర్థ్యం 2 టిఎంసీలకు పెంచామని చెప్పారు. సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలు దృష్టిలో పెట్టుకొని

# ప్రతిష్టాత్మకంగా మిస్‌వరల్డ్

హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనర్లు, సీఎం ముఖ్యకార్యదర్శి శేషాద్రి, మరికొందరు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**మూడంచెల భద్రతా ఏర్పాట్లు!**

మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొననున్న మొత్తం 120 దేశాల ప్రతినిధులు మే 6, 7 తేదీల్లో హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. వారు ఎయిర్‌పోర్టులో దిగినప్పటి నుంచి బస చేసే హోటళ్లు, పోటీల వేదిక ప్రాంతం వరకు ప్రభుత్వం మూడంచెల భద్రత కల్పించనున్నట్లు తెలిసింది. మొత్తం భద్రతా ఏర్పాట్ల పర్యవేక్షణను అదనపు డీజీ ర్యాంకులో ఉన్న ఓ సీనియర్ ఐపీఎస్ అధికారికి అప్పగించారు. ఆయన నేతృత్వంలో ఇప్పటికే భద్రతా ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. పహల్గాంలో ఉగ్ర దాడి నేపథ్యంలో విదేశీ అతిథుల భద్రత విషయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గతంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమార్తె ఇవాంకా ట్రంప్ 2017లో హైదరాబాద్ పర్యటన సందర్భంగా భద్రతా విధులు నిర్వహించిన, అంతర్జాతీయ సదస్సులకు భద్రతా విధులు చేపట్టిన అనుభవంగల అధికారులు, సిబ్బందిని మిస్ వరల్డ్%-%2025 భద్రతా ఏర్పాట్లలో భాగస్వాములను చేస్తున్నట్లు సమాచారం. కాగా, మే 31న జరిగే ఫైనల్స్‌లో విజేతలుగా నిలిచిన వారు రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ప్రత్యేకంగా భేటీ కానున్నారు.

# పార్లమెంట్‌ను సమావేశపర్చండి

## ::: మోదీకి ఖర్గే, రాహుల్ లేఖ



న్యూఢిల్లీ: జమ్మూకశ్మీర్‌లో పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో పార్లమెంట్‌ను ప్రత్యేకంగా సమావేశపర్చాలని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, ఆ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ ప్రధాని మోదీని కోరారు. ఈ పాశవిక చర్యపై చర్చించడంతోపాటు దేశమంతా ఐక్యంగా ఉందనే విషయాన్ని చాటిచెప్పాల్సిన అవసరముందన్నారు. గత వారం చోటుచేసుకున్న దారుణ ఘటనలో 26 మంది పర్యాటకులు అసువులు బాయడం తెల్సిందే. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. వివిధ పార్టీలకు చెందిన ఎంపీలు పార్లమెంట్ సమావేశాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని ఇప్పటికే కోరారు. 'ఈ సమయంలో ఐక్యత, సంఘీభావం ప్రకటించాల్సిన అవసరముంది. వీలైనంత త్వరగా పార్లమెంటు ఉభయ సభల ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడం ముఖ్యమని ప్రతిపక్షం విశ్వసిస్తోంది. అమాయక పౌరులపై జరిగిన క్రూరమైన ఉగ్రవాద దాడిని ఎదుర్కోవడానికి మనందరి సమిష్టి సంకల్పానికి ఇది శక్తివంతమైన ప్రదర్శన అవుతుంది'అని ఆయన తెలిపారు. ప్రధానికి రాసిన లేఖలో రాహుల్ గాంధీ సైతం ఇదే విషయం తెలిపారు.

# స్మితా సబర్వాల్ సంచలన ట్వీట్

హైదరాబాద్: తెలంగాణ సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ ట్వీట్లు పలు వివాదాలకు దారి తీసిన సంగతి తెలిసిందే. అయితే, ఈ క్రమంలో ఆమె మరో సంచలన ట్వీట్ చేశారు. తనపై వేటు తర్వాత ఎక్స్ వేదికగా ఆమె స్పందిస్తూ.. భగవద్గీతలోని అంశాన్ని తన బదిలీకి అన్వయిస్తూ ట్వీట్ చేశారు. కర్మణ్యే వాధికారస్తే, మా ఫలేషు కదాచన. 4 నెలలు టూరిజం అభివృద్ధి కోసం నా వంతు కృషి చేశాను. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న టూరిజం పాలసీ 25-30లో రాష్ట్రానికి పరిచయం చేశాను" అని ట్వీట్ చేశారు. "నిర్లక్ష్యానికి గురైన టూరిస్ట్ సర్క్యూట్‌లలో దిశ, పెట్టుబడి కోసం పటిష్టమైన ఫ్రేమ్‌ని సృష్టించాను. డిపార్ట్‌మెంట్ పని శైలిని పునరుద్ధరించాను. జవాబుదారీతనం నింపడానికి ప్రయత్నించాను. లాజిస్టిక్స్, ప్లానింగ్ కోసం పునాది వేసి- గ్లోబల్ ఈవెంట్ కోసం ప్రయత్నం మొదలు పెట్టాను.. అది నాకు ఆనందం.. గౌరవంగా ఉంది"అంటూ స్మితా ట్వీట్ చేశారు.

# భూభారతిలో తప్పు చేస్తే కఠిన చర్యలు

భూభారతి చట్టం అమలులో అధికారులు తప్పు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. భూభారతి చట్టంపై వరంగల్ నగరం, కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం శెట్పల్లి, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం సుర్దే పల్లిలో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సుల్లో ఆయన మాట్లా డారు. 'భూభారతి చట్టం అమలులో భాగంగా నాలుగు పైలట్ మండలాల్లో నిర్వహిస్తున్న అవగాహన సదస్సులు బుధవారంతో ముగుస్తాయి. మే 5 నుంచి ప్రతీ జిల్లాలో ఒక మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేస్తాం. జూన్ 2వ తేదీ నుంచి ఆగస్టు 15 వరకు రాష్ట్రంలోని ప్రతి రెవెన్యూ గ్రామా నికి అధికారులే వచ్చి సదస్సులు పెట్టి మీ సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తారు'అని ప్రకటించారు. 15 రోజుల్లో గ్రామ రెవెన్యూ అధికారులు : మరో 15 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 10,986 రెవెన్యూ గ్రామాలకు రెవెన్యూ అధికారులను నియమిస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం 320 మంది సర్వేయర్లు ఉండగా, వారి సంఖ్యను వేయికి పెంచుతామని చెప్పారు. మరో 6 వేల మంది ప్రైవేట్ సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి, లైసెన్స్‌లను అందజేసి రైతులకు అందుబాటులో ఉంచుతామని వెల్లడించారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ప్రతి నియోజకవర్గానికి 3 వేల నుంచి 4 వేల మంది యువతకు రూ.50 వేల నుంచి రూ.5 లక్షల వరకు ఆర్థిక సాయం అందజేస్తామని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి మొదటి విడతగా 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లను వచ్చేనెల 5వ తేదీలోపు మంజూరు చేస్తామని ప్రకటించారు. సుర్దేపల్లి సభలో కల్యాణలక్ష్మి లబ్ధిదా రులకు చెక్కులు అందజేసి, గ్రామంలో రహదారి నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. విలువైన భూములు కొట్టేసేందుకే ధరణి తెచ్చారు : బీఆర్ఎస్ నాయ కులు రాష్ట్రంలోని విలువైన భూములను కొట్టేసేందుకే ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చారని మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. ఎక్కడ చూసిన బీఆర్ఎస్ నాయకులు భూములు కబ్జా చేసి అక్రమంగా పట్టాలు చేసుకొని అనుభవిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి సమస్యలను ఒక్క రూపాయి ఖర్చులేకుండా పరిష్కరించేందుకే భూ భారతి చట్టం వచ్చిందని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో ఎంపీ సురేశ్ షెట్కార్, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, మదన్‌మోహన్‌రావు పాల్గొన్నారు.

**నా మనుమరాలిని చదివించండి సార్**

'బడి ఫీజులు చెల్లించలేను సార్.. ఏదైన గురుకుల పాఠశాలలో నా మనుమరాలిని చదివించండి'అని ఓ వృద్ధురాలు పెట్టుకున్న వినతికి మంత్రి పొంగులేటి వెంటనే స్పందించారు. వరంగల్ జిల్లా సంగెం మండలం రాంచంద్రాపురం గ్రామానికి చెందిన ఊర్మిల వరంగల్ రెవెన్యూ సదస్సులో మంత్రికి ఈ మేరకు వినతిపత్రం అందించింది. మంత్రి సంబంధిత అధికారులను పిలిచి వినతిపత్రం అందజేసి సీటు ఇప్పించే ప్రయత్నం చేయాలని ఆదేశించారు.

# భూదాన్ ల్యాండ్ ఇష్యూ..

## ::: సోదాలపై ఈడీ కీలక ప్రకటన

హైదరాబాద్: మహేశ్వరం నాగారంలో భుదాన్ భూములు అమ్మకాలు జరిగాయని.. నిన్న ఐదు చోట్ల సోదాలు చేపట్టామని ఈడీ ప్రకటించింది. మునావర్ ఖాన్ ఫామ్ హౌస్‌లో పార్కు చేసిన 25 కార్లు సీజ్ చేసినట్లు అధికారులు వెల్లడించారు. మునావర్ ఖాన్, లతీఫ్, అక్తర్ సుకుర్ ఇళ్లలో జరిపిన సోదాల్లో 45 వింటేజ్ కార్లను స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ పేర్కొంది. విదేశీ కరెన్సీతో పాటు 23 లక్షల నగదు సీజ్ చేశాం" అని అధికారులు తెలిపారు కుదురున్నీసా, మునావర్‌ఖాన్ ఇళ్లలో సోదాలు చేశాం. మునావర్‌ఖాన్ ఫామ్ హౌస్‌లోని పత్రాలను సీజ్ చేశాం. ప్రభుత్వ స్థలాలకు తప్పుడు పత్రాలు సృష్టించి అమ్మకాలు సాగించారు. తమ వారసత్వ ఆస్తిగా పేర్కొంటూ అమ్మకాలు జరిపారు. ప్రముఖులు, రియల్టర్లు భూములు కొనుగోలు చేసినట్లు గుర్తించాం. రెవెన్యూ రికార్డులను తారుమారు చేసి విక్రయాలు జరిపారు"అని ఈడీ అధికారులు వెల్లడించారు.

# రైతు భరోసా, ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న కరువు భత్యం వెంటనే ప్రకటించాలి

**మిర్యాలగూడ ఏప్రిల్ 29:-( వార్త మిర్రర్):** తెలంగాణ జన సమితి ఆవిర్భావ దినోత్సవం నల్లగొండ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుండబోయిన నాగేశ్వరరావు టీజేఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమకారుల త్యాగాలతో, అమరుల బలిదానాలతో సాధించుకున్న స్వరాష్ట్రములో ఉద్యమ ప్రభావంతో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా సమిష్టి వనరులను కొల్లగొట్టి తమ ఆస్తులను ఆదాయాలను ఎంచుకున్నారు. చట్టం ప్రకారం రాజ్యాంగ ప్రకారం పరిపాలించాలన్న ప్రజాస్వామిక సంప్రదాయాన్ని టిఆర్ఎస్ ప్రభుత్వం మరిచారు, అందుకే ప్రత్యామ్నాయ రాజకీయాల కోసం కొత్త పార్టీ అవసరం అని ప్రొఫెసర్ కోదండరాం భావించి తెలంగాణ జన సమితి పార్టీని లక్షలాది మందితో 29 ఏప్రిల్ 2018 నా ప్రారంభించారని అన్నారు. ఇప్పటివరకు ఏడు సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ ఆవిర్భావము జరిగినప్పటి నుండి ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రతిపక్ష పాత్ర పోషించామని అన్నారు.మండల రెవెన్యూ కార్యాలయంలో భూమి రికార్డులు ప్రక్షాళన చేయాలని ధరణిలోని తప్పులను సరిచేయాలని, శివన్న గూడెం- చర్లగూడెం రిజర్వాయర్ లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు తగిన నష్టం పరిహారం చెల్లించాలని, ఆర్టీసీ కార్మికులు చేసిన 53 రోజుల సమ్మెలో పాల్గొని వారి కి సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది, కృష్ణ ప్రాజెక్టులకు అడ్డుపడుతున్న కేంద్ర గెజిట్ను రద్దు చేయాలని మరియు నల్గొండ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయాలని కృష్ణ జలాల పరిరక్షణ యాత్ర ఉదయ సముద్రం నుండి శ్రీశైలం సొరంగ మార్గం వరకు మే



20 22 లో 9 రోజులు యాత్ర చేయడం జరిగింది. గత ప్రభుత్వం అప్రజాస్వామికంగా నియంతృత్వంతో విచ్చలవిడిగా దోపిడికి పాల్పడుతున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ఓడించడానికి కాంగ్రెస్కు ఎన్నికల్లో మద్దతు ఇచ్చి గెలిపించడం జరిగింది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ముఖ్యంగా కాంగ్రెస్ కు అండగా ఉండి గెలిపించిన రైతులు, ఉద్యోగులు ,పెన్షనర్ల సమస్యలు పరిష్కరించకపోవడం విచారకరం .రైతులకు రైతు భరోసా వెంటనే చెల్లించాలని, భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్లకు ఐదు డి ఏ లు బకాయిలు పడినవి వెంటనే చెల్లించాలని, ఉద్యోగ విరమణ పొందిన వారికి రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ దండకారణ్యంలో ఆదివాసీలపై కొనసాగుతున్న ఆపరేషన్ కగార్ను ఆపాలని, అమాయక ఆదివాసీలపై జరుగుతున్న ధమనకాండను కొనసాగించడం అమానుషమని వెంటనే కాల్పులు ఆపి శాంతి సంఘంతో చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లాపూర్ క్రాంతి కుమార్ ,డాక్టర్ తోటి నరసింహ చారి ,కే కిరణ్ కుమార్, వంగాల వెంకటరెడ్డి, కట్ల జగన్నాథం ,పాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక,ప్రమాణ స్వీకారం

**మిర్యాలగూడ , ఏప్రిల్ 29:- (వార్త మిర్రర్) :** నాయి బ్రాహ్మణ పట్టణ సేవా సంఘం రెండోసారి అధ్యక్షుడిగా రాయించు నరసింహ ఎన్నిక య్యారు. మిర్యాలగూడ పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకార మహోత్స వాన్ని మిర్యాలగూడ పట్టణంలోని సుందనగర్ ఆఫీసులో అంగరంగ వైభవంగా మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథి నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్ నాయి,నలగొండ జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు నేలపట్ల రమేష్ లు పాల్గొన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నుకోబడిన రాయించు నరసింహ, కార్యదర్శి మేడిపల్లి సైదులు, కోశాధికారి రాచమల్ల వెంకన్న లను శాలువాలతో సన్మానించి నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ప్రమాణస్వీకారం మహోత్సవానికి నన్ను ఆహ్వానించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక అభినందనలు తెలిపారు. నాయి బ్రాహ్మణులు ఐక్యంగా ఉంటే సాధించలేనిది ఏది ఉండదని ఐక్యమతమే మహాబలమన్నారు. ఏదైనా సంఘంలో సమస్యలు ఉన్న తమకు తెలియజేసినట్లయితే తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, వాట్సాప్ గ్రూపులలో మెసేజ్ ల ద్వారా సంఘం విషయాలు తెలిప కూడదని, నేరుగా సంఘ ఆఫీస్ కి వచ్చి సంఘం అభివృద్ధి, సంబంధిత విషయాలను




వివరించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇగోలకు పోకుండా సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్క నాయి బ్రాహ్మణుడు సహాయ సహకారాలు అందించా లన్నారు. సంఘంను కాపాడుకునే బాధ్యత మన మీదే ఉందని మరోసారి గుర్తు చేశారు. అదేవిధంగా బిల్డింగ్ కమిటీ, నూతనంగా ఎన్నుకోబడ్డ సంఘ సభ్యులు అందరు కలసి సంఘ భవనం పూర్తి చేసే అంతవరకు అందరూ సమన్వయంతో ముందుకు నడిచి సంఘం బిల్డింగ్ ని నిర్మించాలని కోరారు. నూతన బిల్లింగ్ కమిటీ అందరి సహకారంతో బిల్డింగ్ ని నిర్మించి అన్ని విధాల సౌకర్యాలతో నాయి బ్రాహ్మణుల ఐక్యత చాటి చెప్పే విధంగా భవన నిర్మాణం జరుగుతుందన్నారు. నాయి బ్రాహ్మణ సేవా సంఘ సభ్యులు, నూతన కార్యవర్గం ఎన్నుకోబడ్డ వారి సూచనల మేరకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలన్నారు. అనంతరం నూతన కమిటీ కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించి, కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కృష్ణమూర్తి,మాజీ గౌరవ అధ్యక్షులు కేతేపల్లి యాదగిరి, జంపాల సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు హనుమంతు, గోలి యాదగిరి, నాగబెల్లి యాదగిరి, జజాల శ్రీను, నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# నిరంతర సాధనే విద్యార్థుల విజయానికి తొలిమెట్టు






సీఐ,సురేష్ బాబు

కోరుట్ల వార్త మిర్రర్ ఏప్రిల్ 30: స్థానిక రామక్రిష్ణ డిగ్రీ, పిజి కళాశాల లో మొదటి మరియు రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మూడవ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు " విగమ 2025" ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా విచ్చేసిన కోరుట్ల సీఐ బి సురేష్ బాబు, మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ గా ఉం టూ ఉన్నత విద్యను చదివి సమాజంలో మార్పు తీసుకు రావాలని నిరంతర సాధన ద్వారా విజయం సాధించవచ్చని విద్యార్థులకు నిర్దేశనం చేశారు .కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ మాట్లాడుతూ, విద్యార్థులు తమ తల్లిదండ్రుల యొక్క ఆశయాలను నెరవేర్చే విధంగా జీవితంలో ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి . కళాశాల డైరెక్టర్ గాడి పెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు మరియు అధిక సంఖ్యలో విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిది నిరుపేదలకు వరం లాంటిది

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల

**మిర్యాలగూడ ఏప్రిల్ 29:-( వార్త మిర్రర్)** సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని నిరుపేద కుటుంబాలకు సీఎం సహా నిధి ఎంతో ఉపయోగపడుతుందని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు తెలిపారు. మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామంలో నేరెళ్ల వెంకటయ్యకు 42,000, నిమ్మల సైదమ్మకు 37,500, రూపాయల చెక్కులను స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆదేశానుసారం గ్రామ శాఖ అధ్యక్షులు జంగిలి లింగయ్య యాదవ్ లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఎన్నడు లేని విధంగా, అత్యధికంగా పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి చెక్కులను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో చెక్కులు మంజూరు చేయించారని, నియోజకవర్గ ప్రజల సమస్యలపై చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దామ సైదులు యాదవ్, ఉగిడి ఆంజయ్య యాదవ్, జంగిలి లింగయ్య యాదవ్, ధీరవత్ లింగ నాయక్, జమ్మిగుంపు రామయ్య, కృష్ణ , శివ, నరేష్, బడేటి సైదులు పాల్గొన్నారు.



## తరుగు పేరుతో వ్యాపారుల నిలువు దోపిడీ

### ధాన్యానికి నిప్పంటించి నిరసన తెలిపిన రైతులు

**కల్వకుర్తి ఏప్రిల్ 29 వార్త మిర్రర్ ప్రతినిధి:**-ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలలో విక్రయించిన వరి ధాన్యానికి వ్యాపారులు తరువు పేరుతో కోతలు విధిస్తూ రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నారని అధికారులు స్పందించి రైతులకు తగు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్ నగర్ చౌరస్తాలో రైతులు రాస్తారోకో నిర్వహించారు. దిగుబడులు తగ్గి నష్టాలలో ఉన్న రైతులకు వ్యాపారులు తరుగు పేరుతో క్వింటాలకు 10 నుంచి 15 కిలోల కోతలు విధిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. వ్యాపారులపై చర్యలు తీసుకోవాలంటూ ఆర్డీవో కార్యాలయంలో అందజేశారు. జాతీయ రహదారిపై రైతులు బేటాయించి వడ్లకు నిప్పంటించి నిరసన తెలిపారు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడి ఆందోళన విరమింప చేశారు.



## మోత్కూరులో బెల్లి లలిత జయంతి సందర్భంగా ఘన నివాళులు

వార్త మిర్రర్ మోత్కూర్ ఏప్రిల్ 29 :బడుగు ,బలహీన,వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ గాన కోకిల, బీసీల ముద్దుబిడ్డ బెల్లి లలిత ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి( బి.ఆర్.ఎస్.ఎస్) రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం నాడు మోత్కూరులో బెల్లి లలిత 51 వ, జయంతి సందర్భంగా బిసి రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో స్థానిక శ్రీకాంత్ చారి చౌరస్తా వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1996 సం..లో దగా పడ్డ తెలంగాణ పేరుతో భువనగిరి కేంద్రంలో సభను ఏర్పాటు చేసి రాష్ట్రం కోసం నిరంతరం శ్రమించి రాని ఆమె సేవలను కొనియాడారు. స్వరాష్ట్రం కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తన ఆటపాటలతో ప్రజలను చైతన్యం చేసిన బెల్లి లలిత సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెళ్ళ నర్సింహ్మ, మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్, యాదవ్ పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి, ,ఎస్సీ ఎస్టీ బీసీ జిల్లా నాయకులు చింత గణేష్,, స్థానిక నాయకులు అన్నం దాసు మణికంఠ, కన్నెబోయిన లింగం, మహమ్మద్ ఇమ్రాన్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అక్షయతృతీయ పుణ్యతిథి

### శుభకార్యాలకు మంచిదని పండితుల ఉవాచ

**తిరుమల:** అక్షయమంటే క్షయం కానిది. ఈ రోజు అంటే బుధవారం అక్షయ తృతీయ హిందువులకు చాలా ప్రత్యేకమైన, పవిత్రమైన రోజు. ఈ పండుగను ప్రతి సంవత్సరం వైశాఖ మాసంలో శుక్ల పక్షం మూడో రోజు వస్తుంది. ఈ ఏడాది ఏప్రిల్ 30న వచ్చింది.అక్షయ తృతీయ రోజున వివాహం, గృహప్రవేశం, కొత్త వ్యాపారం లాంటి శుభ కార్యక్రమాలు ప్రారంభించడానికి, దానధర్మాలు చేయడానికి ఉత్తమమైనదిగా పరిగణిస్తాయి. అక్షతయ తృతీయరోజున చేసే అన్ని మంచి పనులు శాశ్వత ప్రభావాన్ని చూపుతాయి. పురాణాల ప్రకారం ఈ రోజునే శ్రీ మహావిష్ణువు లక్ష్మీదేవిని పెళ్లాడాడని ప్రతీతి. పరమశివుడు కుబేరుడిని సంపదలకు సంరక్షకుడిగా నియమించాడు. ఇక, అక్షయ తృతీయ రోజు కేవలం మతపరంగానే ముఖ్యమైనది కాదు.

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి శ్రీవారి అభిషేక లడ్డు ప్రసాదం అందజేత

### రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని శ్రీవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి :కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీవారిని దర్శించుకున్న నారాయణపురం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల లింగస్వామి, శ్రీవారి సనిధిలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి సముచిత స్థానం దక్కాలని శ్రీవారిని మనసారా వేడుకొని శ్రీవారి అభిషేక లడ్డు ప్రసాదం జూబిలీ హిల్స్ లో వారి నివాసంలో మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అందజేశారు



## ఏఎస్ఐలుగా పదోన్నతి పొందిన అధికారులను సన్మానించిన ఇన్స్పెక్టర్ రఘుబాబు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 29 : లాలాగూడ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్లుగా విధులు నిర్వహిస్తూ ఏఎస్ఐలుగా పదోన్నతి పొందిన ఏఎస్ఐ జీ.ర మేష్, రమేష్ బాబులను ఇన్స్పెక్టర్ రఘుబాబు ఆదివారం పోలీస్ స్టేషన్ లో వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించి పదోన్నతి పొందిన వారిని ఘనంగా శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్ఐ కిషోర్, తోటీ ఎస్సైలు, సిబ్బంది పాల్గొని వారికి ఘనంగా వీడ్కోలు పలికినారు.



## సభ సక్సెస్ కు సహకరించిన శేరిలింగంపల్లి ప్రజలందరికి హృదయపూర్వక ధన్యవాదాలు..

### మారబోయిన రవియాదవ్

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ లో రవి యాదవ్ సైన్యం ఆదివారం నాడు వరంగల్ లో ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ 25వ రజోత్సవ సభను విజయవంతం చేసిన సందర్భంగా ముఖ్య నాయకులందరూ కలిసి మారబోయిన రవి యాదవ్ నీ మర్యాదపూర్వంగా శాల్వలతో సత్కరించడం జరిగింది. మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజల ప్రతిస్పందన,ఆసక్తి,మరియు మద్దతు మాకు మరింత ఉత్తేజాన్ని ఇచ్చింది. ఈ విజయాన్ని ఆధారంగా చేసుకొని, బీఆర్ఎస్ పార్టీని మరింత శక్తివంతంగా ముందుకు తీసుకుపోతామని నమ్మకం ను కల్పించారు అని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అందరూ ఎంతో సంతోషంగా కె సి ఆర్ బాపుని చూడడానికి తండోపతండాలుగా తరలి రావడం మా బిఆర్ఎస్ పార్టీకి మాకు ఎంతో గర్వకారణం. ప్రజలకు మంచి చెడు లో మా బిఆర్ఎస్ నాయకులు ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటారు అని తెలిపారు . ఈ కార్యక్రమంలో కే.ఎన్ రాములు, లింగం శ్రీను, శ్రీకాంత్ యాదవ్, ప్రభాకర్ గౌడ్,గడ్డం శ్రీను, వెంకటరెడ్డి,సాయి నందన ముదిరాజ్, రవి కుమార్,విశ్వ చారీ, స్వామీనాథ్, స్వామి ముదిరాజ్, శ్రీను, శ్రీనివాస్ చారీ,జంగయ్య, బాలరాజు, జమ్మయ్య, సురేష్, రమేష్ గౌడ్, గంగాధర్ గౌడ్, కొండకల్ శ్రీనివాస్ గౌడ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు

## యాదాద్రి పవర్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం

నల్లగొండ: జిల్లాలోని యాదాద్రి థర్మల్ ప్లాంట్‌లో రాత్రి అగ్ని ప్రమాదం సంభవించింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ప్లాంట్‌లోని మొదటి యూనిట్‌లో ఈ ప్రమాదం జరిగింది. బాయిలర్ నుండి ఆయిల్ కారుతుండగా, దాని కింద వెల్డింగ్ పనులు జరుగుతుండటంతో మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. ఈ సమయంలో యూనిట్ ట్రయల్ రన్ కోసం సిద్ధమవుతోంది.

## వాగ్దానాలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోవాలి

### నారాయణపురం బిఆర్ఎస్ పార్టీ నాయకులు



,సంస్థాన్ నారాయణపురం,29: ( వార్త మిర్రర్) :ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆర్థిక పరిస్థితులు అగమ్య గోచరంగా ఉన్నాయి.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చక పోగా గత ప్రభుత్వాలను దూషిస్తున్నారు.ఎన్నికలకు ముందు రైతుల కొరకు రైతు భరోసా పథకం పేరిట వ్యవసాయ కూలీలకు 12,000 పన్నెండు వేల రూపాయలు ఇస్తామని మాటలు చెప్పి ఇంతవరకు వ్యవసాయ కూలీలను గుర్తించనే లేదు.రాష్ట్రంలో ఇల్లు లేని పేద ప్రజల కొరకని ఇండ్లు నిర్మించి ఇస్తామని అధికార ఆరాటం కోసం ఇందిరమ్మ పేరిట ఇందిరమ్మ ఇల్లు అని ఒక నెరవేర్చని పథకాన్ని సృష్టించారు.తెలంగాణ రాష్ట్ర మహిళలను మోసం చేయడానికి మహాలక్ష్మి అని ఒక మహా లక్ష్మి పథకాన్ని సృష్టించి రాష్ట్రంలోని మహిళలకు ప్రతి నెలకు 2000 రెండు వేల రూపాయలు ఇస్తామని రాష్ట్రంలోని మహిళలచే ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చారు.కానీ మహిళల అకౌంట్లో మాత్రం ఒక్క పైసా కూడా కాంగ్రెస్ పరిపాలన కాలంలో జమా కాలేదు.రాష్ట్రంలోని యువకులను మోసం చేయడానికి ఉన్నత విద్యను అభ్యసించే వారికి ఐదు లక్షల ఆర్థిక సహాయం చేస్తుందని ఉన్నత చదువుల కోసం యువన్యాయం పథకాన్ని ప్రారంభించారు.కానీ అందులో న్యాయం లేదు రాష్ట్ర యువతకు న్యాయం జరగలేదు. అంతర్జాతీయ స్థాయిలో ప్రతి మండలంలో ఒక స్కూలు నిర్మిస్తామని చెప్పి గతంలో ఉన్న స్కూల్లనే మూసివేస్తున్నారు. ప్రజలు గమనిస్తున్నారు రాబోయే ఏ ఎన్నికలోనైనా కాంగ్రెస్ పార్టీకి చరమగీతం పాడుతారు.మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏర్పడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాచకొండ గిరి,భారత రాష్ట్ర సమితి యువజన నాయకులు మునుగోడు గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు బిక్షం,యువ నాయకులు కొప్పు రామకృష్ణ,సంద శ్రీకాంత్,గుండమళ్ళ కిరణ్,మహిళా మండల నాయకు రాలు చింతకింది ఉషారాణి,తదితరులు పాల్గొన్నారు.

## ఎగురుతున్న ఎర్ర జెండాకు యువతరం విద్యార్థిలోకం సమర శంఖాన్ని పూరిస్తుంది

### లోడ నితిన్ ఏఐవైఎఫ్ నాయకులు

సంస్థాన్ నారాయణపురం ఏప్రిల్ 29:( వార్త మిర్రర్ ) : అఖిల భారత యువజన సమైక్య యాదాద్రి భువనగిరి జిల్లా మహాసభకు ప్రతినిధిగా ప్రాతినిధ్యం వహిస్తూ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సారధ్యంలో ఆయన భారత యువజన సమైక్య ఏర్పాటు చేసిన పాదయాత్రలో భాగంగా జిల్లాలో నలుమూలల నిర్వహించిన పాదయాత్రలో జనగాం గ్రామం నుండి అతి చిన్న వయసులో విద్యార్థి ఉద్యమ నిషేధించాలి ఆకర్షితులై పోరాటాల ద్వారా సమస్యలు పరిష్కరించవచ్చని లోడే నితిన్ ఎర్రజెండా ఆశయాలకు అనుగుణంగా మూడో తరం ఎర్రజెండా వారసునిగా కామ్రేడ్ గులాం రసూల్ కలలుగన్న బడుగు బలహీన వర్గాల ప్రజలకు జీవితాలను వెలిగినిచ్చేటువంటి కమ్యూనిస్టు పార్టీ ఆశయ సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తున్నటువంటి పక్షాన నిలబడి స్వేచ్ఛ సమానత్వం నిరుపేదల పిల్లలకు విద్యా వైద్యం అందుబాటులో ఉండాలని మునుగోడు



నియోజకవర్గంలోనే భారత కమ్యూనిస్టు పార్టీ అంచెలంచెలుగా ఎదిగి దాదాపు 5 పర్యాయంగా ఎమ్మెల్యేగా కొనసాగిన తరుణంలో రెండు సార్లు పార్లమెంట్ సభ్యులుగా ఎన్నుకోబడిన ఎర్రజెండా వారసులుగా కామ్రేడ్ ధర్మ బిక్షం కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ఉజ్జిని నారాయణరావు పల్లా వెంకటరెడ్డి ఉజ్జిన్ యాదిగిరి రావు వారి ఆధ్వర్యంలో ప్రజలకు బీడు భూముల సమస్యలు గానీ రాచకొండలో ఫీల్డ్ ఫైరింగ్ వ్యతిరేకంగా గాని ఎంతోమంది బడుగు బలహీన వర్గాల ప్రజలకు రాచకొండ ప్రాంతంలో బీడీ భూముల పంచిన చరిత్ర కేవలం కమ్యూనిస్టు పార్టీకే దక్కింది అన్ని వర్గాల ప్రజలకు రేషన్ కార్డులు విద్యా వైద్యం అందుబాటులో ఉండే విధంగా ప్రయత్నం చేస్తూ ప్రజా సమస్యల పైన ఎప్పటికప్పుడు చైతన్య పరుస్తూ పోరాటాలతోనే సమస్యలను పరిష్కరించుకునే దిశలో ప్రయత్నం చేయడం జరిగింది నేటి యువత రానికి అభ్యుద భావజాలాలు కలిగి విద్యార్థులను చైతన్యపరుస్తూ సెమినార్లు జనసేవాదళ్ వాలంటీర్ల శిక్షణ తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులకు యువజన కార్యకర్తలకు వ్యసనాలకు బానిసగా కాకుండా అనునిత్యం చైతన్య పరుస్తూ జిల్లాలోని యువకులను ఆదర్శంగా నిలుస్తూ రాష్ట్రంలోనే అఖిల భారత యువ జన సమైక్య పోరాటాల నిర్వహిస్తుందని తెలిపారు

## గ్రామపంచాయతీ కార్యదర్శి పై దాడిని ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన






మిర్యాలగూడ ఏప్రిల్ 29:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం ధీరావత్ తండా గ్రామపంచాయతీ కార్యదర్శి కోల సాయికుమార్ పై దాడిని నిరసిస్తూ మంగళవారం మండల పంచాయతీ కార్యదర్శులు నల్ల బ్యాడ్జిలు ధరించి స్థానిక సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మకు, ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా కార్యదర్శులు మాట్లాడుతూ ఈ నెల 28న ఇందిరమ్మ ఇళ్ల వెరిఫికేషన్ ఆఫీసర్ అయిన నీటిపారుదల శాఖ ఎఇ కు సహాయంగా కార్యదర్శి వెళ్లగా ఆ విషయంలో ఎలాంటి సంబంధం లేకున్న కార్యదర్శిపై గ్రామస్థులు పానుగోతు నాగరాజు దాడి చేసి దూషించారని ఆరోపించారు. సర్వేను పూర్తిగా వెరిఫికేషన్ ఆఫీసర్ అప్పగించాలని, సాయంత్రం కాకుండా ఉదయం పూట సర్వే చేసేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.) అన్ని యూనియన్లు ముక్త కంఠంతో ఖండిస్తున్నామని, ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో కె.శైలజ, మాధవరెడ్డి, లావణ్య, సాజిద్ బేగ్, వినయ్, ప్రసాద్ లు పాల్గొన్నారు.





## తెలంగాణ రాష్ట్ర యువజన అధ్యక్షులు జక్కిడి శివచరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం

### హాజరైన జాతీయ యువజన నేతలు, రాష్ట్ర మంత్రులు ....

### స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషించాలని తీర్మానించారు...

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిది: తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం లో ఎస్వీఎల్ కన్వెన్షన్ హాల్లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్, యువజన కాంగ్రెస్ జాతీయ ఇన్చార్జి కృష్ణా అల్లవారు మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి , టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ నేతలు మంత్రి మాట్లాడుతూ. రానున్న దేశ భవిష్యత్తు యువతదే అంటూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడానికి యువజన కాంగ్రెస్ కృషి మరువలేనిది అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ నిరంకుశ పరిపాలనకు యువత త్వరలోనే చరమగీతం పాడి రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ ని ప్రధానిగా చూస్తామని తెలిపారు. యువజన కాంగ్రెస్ కు సీనియర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ కి యువజన కాంగ్రెస్ గుండెకాయ అలాంటిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ, జిల్లా మరియు నియోజకవర్గ, మండల కమిటీ తదితర నాయకులు పాల్గొన్నారు.